కథ

# నాయుడుగారమ్మాయి

నాయుడుగారికి దిగులుగా వుంది.

అసలు నాయుడుగారంటే తెలిసిన వాళ్ళెవరూ ఆయనకి దిగులంటే నమ్మరు. అందునా ఆయన విచారమల్లా కూతురి పెళ్ళి గురించని చెబితే అస్సలు నమ్మరు.

నాయుడు పేరుగాంచిన పెద్ద బిజినెస్‌మేన్.

రాష్ట్రంలో ఆయనకి నాలుగు పెద్ద పెద్ద ఫ్యాక్టరీలున్నాయి. అవి ఆయన లక్షల్ని కోట్లు చెయ్యడానికి నిరంతరం కృషి చేస్తూనే వుంటాయి.

పెద్ద పెద్ద బంగళాలు, నౌకర్లు, కార్లు వున్నాయి. ఏది కావాలంటే అది ప్రపంచంలో ఏ ప్రదేశాన్నుంచైనా తెప్పించుకోగల స్థోమతూ వుంది.

అలాంటి నాయుడుగారికి అల్లుడవడం కన్నా రాజయోగం, భోగం ఇంకొకటుంటుందా? మరి నాయుడిగారికి కూతురి పెళ్ళి గురించి దిగులంటే ఎలా నమ్ముతారు?

ఆయన కూతుర్ని చూస్తే కానీ ఎవరూ నమ్మరు.

ఐశ్వర్యంలో పుట్టిపెరిగిన నాయుడిగారి ఏకైక పుత్రికారత్నం పేరు ఐశ్వర్య!

చిన్నప్పుడు నడక నేర్చుకుందన్న మాటే కానీ ఆ అమ్మాయికి నడిచే అవసరం ఎప్పుడూ కలగలేదు. అడుగు తీసి అడుగు వెయ్యాలంటే నాలుగు కార్లు ఎపుడూ సిద్ధంగా వుంటాయి!

ఒక్కర్తే కూతురు కావడంతో ఇంట్లోనూ, నాయుడిగారి కూతురు కావడంతో బయటా గారాబంగా పెరి

> ''ఆడపిల్ల పెళ్ళికీ-తండ్రి దిగులుకీ అవినాభావ సంబంధముందేమో నయ్యా...ఇదివరకూ వచ్చిన వాళ్ళకి మా అమ్మాయి నచ్చేది కాదు...ఇపుడు ఆ వచ్చిన వాళ్ళెవరూ మా అమ్మాయికి నచ్చడం లేదు. చూస్తూ చూస్తూ అమ్మాయికి ఇష్టం లేని సంబంధం ఎలా చెయ్యడం?'' అన్నాడు నాయుడుగారు కొంచెం దిగులుగా. అలా మాట్లాడుతుంటే...సగటు ఆడపిల్ల తండ్రిలా కనపడ్డాడు ఆయన శేఖర్ కళ్ళకి.

గింది ఐశ్వర్య. దాంతో, ఆమె అల్లరినే కాదు..అదుపులేకుండా ఎదిగిపోతున్న ఆమె శరీరాన్ని కూడా ఎవరూ అదుపు చెయ్యలేకపోయారు.

వయసొచ్చేసరికి నాయుడుగారంతటి వారికే ఐశ్వర్య పెళ్ళి ఒక సమస్యలా తయారయింది.

మితిమీరిన ఐశ్వర్యం తన కూతురి శరీరంలో ఇలా ప్రతిఫలించడం బాధగా వుంది నాయుడుగారికి.

రోజులు గడుస్తున్న కొద్దీ ఆయనకి కూతురి పెళ్ళి గురించి బెంగ అధికం కాసాగింది.

''సార్'' నమ్రతగా వినపడ్డ ఆ పిలుపునకు ఆలోచనల్లోంచి తేరుకున్నారు నాయుడుగారు.

సన్నగా, పొడుగ్గా కళ్ళజోడు పెట్టుకుని టక్ చేసుకుని వున్నతని వైపు ప్రశ్నార్థకంగా చూసారు.

''నా పేరు శేఖర్'' వినయంగా అన్నాడతను కొంచెం ముందుకి వంగి.

''ఓహ్..నువ్వా? రా...అలా కూర్చో'' అంటూ ఎదురుగా వున్న సోఫా చూపించారు.

కూతురి భారీ కాయాన్ని తగ్గించి స్లిమ్‌గా చేయడానికి బ్యూటీషియన్లనీ, ఫిజిషియన్లనీ పిలిపిస్తున్నాడాయన.

ఒక్కొక్కర్నీ పిలిపించి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్నాడు.

ఎవరివల్లా ఫలితం కనపడకపోవడంతో మళ్ళీ మార్చేస్తున్నాడు.

పేపర్లో ఇన్‌డైరెక్ట్‌గా తన సమస్యను గురించి ప్రకటన కూడా ఇచ్చేడు.

''ఏం చదువుకున్నావు నువ్వు?'' అడిగాడాయన అతన్ని చూస్తూ.

అతను చెప్పాడు.

ప్రస్తుతం నిరుద్యోగి.

పెద్ద పెద్దవాళ్ళే సాధించలేని పని ఆ కుర్రాడు సాధిస్తాడంటే నమ్మకం కుదరలేదాయనికి. అదే అన్నాడు అతనితో.

''ఎందరో ఎక్స్‌పర్ట్‌లని పిలిపించేను నేను...వాళ్ళెవ్వరూ మా అమ్మాయిని స్లిమ్‌గా తయారు చెయ్యలేకపోయారు. నువ్వెలా చెయ్యగలననుకుంటున్నావు?''

''హిప్నాటిజం వ్వారా!''

ఆ సమాధానానికి ఆశ్చర్యపోయాడు నాయుడుగారు.

''అవును సార్..బ్యూటీషియన్లు ఫిజీషియన్లు చెయ్యలేని పని మెజీషియన్లే చెయ్యగలరు..'' అన్నాడతను.

''అవుననుకో..కానీ సన్నపడడానికీ హిప్నాటిజానికీ ఏమిటి సంబంధం?''

''మీరే చూస్తారుగా'' నవ్వేడు అతను.

అతని నవ్వే ఇంద్రజాలంలా వుంది.

నాయుడుగారికెందుకో అతని మీద క్షణకాలం నమ్మకం లాంటిది కలిగింది. అందుకే కూతురికి అతనిచ్చే ట్రీట్‌మెంట్‌కి ఒప్పుకున్నాడు.

''రేపు ఉదయం రా..మా అమ్మాయిని పరిచయం చేస్తాను'' అన్నాడు.

''అహ..అవసరం లేదు. మీ అడ్రస్, ఫోన్ నెంబరు వున్నాయి కదా? నేనే పరిచయం చేసుకుంటాను'' అన్నాడతను.

నాయుడుగారు కొద్దిసేపు అతనితో మాట్లాడాడు. ఇంతలో నౌకరు టీ తీసుకుని వచ్చి ఇచ్చేడు.

''ఈసారి నేను వస్తే అడ్డగించవద్దని మీ గూర్ఖాకి చెప్పండి చాలు'' అన్నాడతను లేస్తూ.

''అలాగేలే'' నవ్వేరు నాయుడుగారు.

''చూడు..అమ్మాయి అసలే సున్నితమైనది. దాని మనసు కష్టపడేలా ప్రవర్తించకు'' వెళ్ళిపోతుంటే అన్నాడాయన అతన్ని వెనక్కి పిలిచి.

శేఖర్‌కి ఆయన బాధ అర్థమై నవ్వేడు.

శేఖర్‌తో మాట్లాడాక నాయుడుగారికి కొంచెం ఉపశమనంగా అనిపించింది.

★★★

ఆరు నెలలు గడిచాయి.

ఐశ్వర్యలో కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న మార్పునకు అందరూ ఆశ్చర్యపోతున్నారు.

కూతురిలో కనిపిస్తున్న మార్పునకు చాలా ఆనందంగా వుంది నాయుడుగారికి.

''నీ ట్రీట్‌మెంట్ అద్భుతమోయ్ శేఖర్! అమ్మాయి నేనూహించనంతగా సన్నబడింది.'' అన్నాడాయన శేఖర్‌తో.

ఆయనకిప్పుడు శేఖర్ చాలా ఆప్తుడిలా కనపడుతున్నాడు.

''అప్పుడే ఏం చూసేరు నాయుడుగారూ? ముందు ముందు చూద్దురు గాని'' నవ్వుతూ అన్నాడు శేఖర్.

''అదిసరే..ఇప్పటికి ఆరు నెలలు గడిచిపోయాయి. ఇప్పటివరకూ నువ్వు నా దగ్గర నుంచి నయా పైస కూడా తీసుకోలేదు. నీ ఫీజు సంగతి...''

ఆయన మాటల్ని మధ్యలోనే త ంచేస్తూ ''ఫీజుదేముంది నాయుడుగారూ? పె త్తంగా ఒకేసారి ఇద్దురుగాని. ముందు ట్రీట్మెం  పూర్తి కానీయండి'' అన్నాడతను.

నాయుడుగారికి అతని మీద గౌరవం మరింత పెరిగింది.

ఆలస్యం అమృతం విషం...అని  తురికి సంబంధాలు చూడడం మొదలుపెట్టేసా యన అప్పుడే!

★★★

''ఆడపిల్ల పెళ్ళికీ-తండ్రి దిగులుకీ అవినా భావ సంబంధముందేమోనయ్యా...ఇం రకూ వచ్చిన వాళ్ళకి మా అమ్మాయి  చ్చేది కాదు...ఇపుడు ఆ వచ్చిన వాళ్ళెవర  మా అమ్మాయికి నచ్చడం లేదు.

చూస్తూ చూస్తూ అమ్మాయికి ఇష్ట  లేని సంబంధం ఎలా చెయ్యడం?''

అన్నాడు నాయుడుగారు కొంచెం దిగులుగా.

అలా మాట్లాడుతుంటే..సగటు  పిల్ల తండ్రిలా కనపడ్డాడు ఆయన శేఖర్ కళ్ళ

''మీరేం బాధపడకండి నాయ డు గారూ. కళ్యాణమొచ్చినా కక్కొచ్చినా ఆగ దంటారు. ఐశ్వర్యకి త్వరలోనే మంచి సంబంధం కుదిరి పెళ్ళ వుతుంది'' అంటూ ఓదార్చేడు ఆయన్ని.

శేఖర్ ఓదార్పుతో నాయుడుగారు తన దిగులుని తాత్కాలికంగా మరిచిపోయాడు.

★★★

''శేఖర్! నాకెందుకో అమ్మాయి వరస చూస్తుంటే అనుమానంగా వుందయ్యా..అదెవరితోనో ప్రేమలో పడ్డట్టుగా వుంది''
అన్నాడు నాయుడుగారు ఒక రోజు శేఖర్తో.

దానికి శేఖర్ చిన్నగా నవ్వి చెప్పాడు.

''మీ అనుమానం నిజమే సార్! మీ అమ్మాయి సన్నపడడానికి కారణం హిప్నాటిజం కాదు-అదే! ఈ ఎనిమిది నెలలలోనూ ఆమెకి తిండీ నిద్రా అవసరం  కుండా చేసిన ఆ మత్తుమందు పేరు ప్రేమే! ఒ

మనిషి తనని ప్రేమిస్తున్నాడన్న ఆల నే ఆమెకి తన శరీరం మీద కాన్షస్నెస్ పెరిగి కావా ని కష్టపడి సన్నపడేలా చేసింది.''



శేఖర్ చెప్పింది విని, నమ్మలేనట్లుగా చూసారు నాయుడుగారు.

''ఇంతకీ అమ్మాయి ప్రేమించింది ఎవర్ని?'' అడిగాడు.''క్షమించండి సార్! నన్నే..'' తలొంచుకుని చెప్పాడు శేఖర్ నెమ్మదిగా..

తేరుకోవడానికి కొన్ని క్షణాలు పట్టింది, నాయుడు గారికి.

★

**ఆకునూరి మురళీకృష్ణ**